**AIIMS Bibinagar conducts health camp for a primary school in a village in Atmakuru**

# ఆరోగ్యంపై అవగాహన అవసరం

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువుల్లో రాణించవచ్చని, విద్యార్థి దశ నుంచే పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఏయిమ్స్ వైద్యులు సూచించారు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయిమ్స్ (బీబీనగర్) దత్తత గ్రామం మండలంలోని మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. పాఠశాలలోని మొత్తం 60 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. క్యార్రమంలో డాక్టర్లు శివరాం, భూషణ్ కాంబ్లే, విష్ణు ప్రియ, ఫార్మసిస్టు శాలిని, సిబ్బంది చంద్రశేఖర్, సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఏయిమ్స్ వైద్యులు